ఓటు హక్కు వజ్రాయుధం

ఆర్డీవో సరిత

షాద్‌నగర్ పట్టణంలో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో సరిత, తహసీల్దార్ పార్థసారథి, అధికారులు, విద్యార్థులు

షాద్‌నగర్‌టౌన్, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని ఆర్డీవో సరిత అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం షాద్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం నుంచి పట్టణ ముఖ్య కూడలి వరకు విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని తహసీల్దార్ పార్థసారథితో కలిసి ప్రారంభించారు. పట్టణ ముఖ్య కూడలి వద్ద ఎంఈవో మనోహర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ బాలవర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, ఆర్ఐలు సలీమ్, రోజా, సిబ్బంది, విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడిన అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మెరుగైన సమాజాన్ని నెలకొల్పడంలో ఓటు హక్కు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొంది ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. అదే విధంగా 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కమల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జానారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయ, విజయలక్ష్మి, శాంతి, నదీరా, సత్యనారాయణ, రవి ప్రసాద్, దేవయ్య, యాదయ్య, అరుణ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని చేవెళ్ల రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ అధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి చేవెళ్ల తహసీల్దార్ కిష్టయ్య, సీఐ భూపాల్‌శ్రీధర్ భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట సీనియర్ సిటిజన్‌లను సన్మానించి, ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పురన్‌దాస్, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, డిప్యూటీ తసీల్దార్, ఆర్ఐ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ పాండు, జూనియర్ అసిస్టెంట్ మహేందర్, నర్సింహులు, చేవెళ్ల మాడల్ స్కూల్ ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేశంపేటలో ర్యాలీ

కేశంపేట : మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని శనివారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీటీ గీత, ఆర్ఐ నివేధిత, సిబ్బంది శివలీల, అనసూయ, మహేశ్, జంగేశ్, శివకుమార్, బీఆఎల్‌వోలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

షాబాద్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద షాబాద్ డిప్యూటీ తహసీల్దార్ మధు సిబ్బందితో కలిసి ఓటు హక్కుపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు : మున్సిపాలిటీలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంఈవో అంగూర్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు దేవేందర్‌యాదవ్, సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ సునిత

మంచాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

మంచాల : మండల కేంద్రంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంచాల ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, ఆర్ఐ రమేశ్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

నందిగామ : మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు విద్యార్థులు, యువత, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : జాతీయ ఓటర్‌నమోదు దినోత్సవంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునిత పాల్గొన్నారు. ముందుగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం నుంచి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటరు దినోత్సవం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక పాల్గొని విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

కేశంపేటలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కేశంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, జనవరి 25: కేశంపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. శనివారం తెట్టెకుంటతండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.12లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బైర్ఖాన్‌పల్లిలో రూ.5లక్షలతో డ్వాక్రా భవనం, కొత్తపేట గ్రామంలో ఎస్ఎస్ఏ నిధులతో రూ.39లక్షలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన, నిర్దవెల్లి గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులతో రూ.10లక్షలతో బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం భవనం, తొమ్మిదిరేకుల గ్రామంలో రూ.10లక్షలతో ముదిరాజ్ భవన నిర్మాణం, సుందరాపూర్‌లో రూ.20లక్షలతో పంచాయతీ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం తొమ్మిదిరేకుల – కాకునూరు వరకు బీటీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వీరేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, పీఆర్ఏఈ నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు నిధులు మంజూరు చేయండి

మండలంలోని నిర్దవెల్లి గ్రామంలో షాదీ ఖానా నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిందని, అదనపు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామానికి చెందిన మైనార్టీలు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఫ్రంట్ మండల అధ్యక్షుడు మక్బూల్ మాట్లాడుతూ.. షాదీఖానా నిర్మాణంకోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా రూ.20లక్షలు మంజూరయ్యాయని, అవి సరిపోక పనులు నిలిచిపోయాయన్నారు. ఈ విషయమై స్పందించి అదనపు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. మైనార్టీ కమ్యూనిటీ భవనం, ఈద్గావద్దకు సీసీరోడ్డును మంజూరు చేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీలు జబ్బార్‌ఖాన్, జాహెద్, హఫీజ్‌ఖాన్, అమేర్, గఫార్, సిరాజ్, ఖాజా, షబోద్దీన్, అజహర్, మోయిజ్‌ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

తుర్కయాంజల్‌లో పాఠశాల నూతన భవనాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్, జనవరి 25 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రూ.కోటి 4 లక్షలతో నిర్మించిన నూతన భవనాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదువుకొని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణించాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధా, వైస్ చైర్‌పర్సన్ హరితా, కౌన్సిలర్ అయిలయ్య, శ్రీలత, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో పలు అభివృద్ధి పనులను చైర్‌పర్సన్ అనురాధా, వైస్ చైర్‌పర్సన్ హరితతో కలిసి ప్రారంభించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం, కుంట్లూరు, పసుమాముల, పెద్దఅంబర్‌పేటలో రూ.35 కోట్లతో చేపడుతున్న, చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తట్టిఅన్నారంతోపాటు శివారు 12 కాలనీల కోసం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్ నిర్మాణ పనులను రూ.10 కోట్లతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జయశ్రీ, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గీతారెడ్డి, రాజేందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ఊరెళ్ల గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపొద్దు

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అంజేస్తున్న గ్రామస్తులు

చేవెళ్ల రూరల్, జనవరి 25 : ప్రతిపాదిత చేవెళ్ల మున్సిపల్‌లో ఊరేళ్ల గ్రామాన్ని కలుపొద్దని మాజీ వైస్ ఎంపీపీ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను శనివారం తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఎండీ జహంగీర్, నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ విఠలయ్య, వార్డు సభ్యుడు చాన్, మహిళలు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

యాచారం, జనవరి25: మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు అసెంబ్లీలో తమ పాత్రలకు అన్ని విధాలుగా న్యాయం చేసి ఔరా అనిపించారు. అసెంబ్లీలో సీఎం, హోం మంత్రి, మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేలుగా విద్యార్థులు వ్యవహరించి పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పేదల ప్లాట్ల చదునుపై

పోలీసులకు ఫిర్యాదు

కొందుర్గు, జనవరి 25: పేదల ప్లాట్ల చదును చేసిన వ్యక్తులపై చౌదరిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెలితే.. వనంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 86లోగల 5.24ఎకరాల భూమిలో ప్లాట్లు చేశారని, అందులో 157మంది ప్లాట్లను కొనుగోలు చేశారన్నారు. అయితే ప్లాట్లను వనంపల్లి గ్రామానికి చెందిన సూరారం పెద్ద యాదయ్య సూరారం మల్లేష్, సూరారం రాములు, సూరారం యాదయ్య, సూరారం చంద్రయ్య, సూరారం రవి, కొందుర్గుకు చెందిన బోయ శంకర్‌లు గురువారం రాత్రి ప్లాట్లలోకి అక్రమంగా చొరబడి చదును చేశారన్నారు. ఈ విషయమై బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

మహాసభలకు తరలిన నాయకులు

కడ్తాల్, జనవరి 25: ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తామని మండల సీపీఎం నాయకులు అన్నారు. శనివారం సంగారెడ్డిలో నిర్వహిస్తున్న సీపీఎం రాష్ట్ర మహాసభలకు, తలకొండపల్లి మండలం నుంచి సీపీఎం, సీఐటీయూ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడటంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు.

ఆదిబట్ల : వీడుకోలు సమావేశంలో పాల్గొన్న చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు తదితరులు

షాద్‌నగర్ మున్సిపల్ పాలకవర్గంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ముగిసిన పాలక వర్గాల పదవీ కాలం

ఆదిబట్ల, జనవరి 25: ఆరు నెలల కాలంలో రూ.60 కోట్లతో మున్సిపాలిటీలోఅభివృద్ధి పనులు చేశానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియడంతో శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. రూ.25 కోట్లతో చేపట్టిన మంగళ్‌పల్లి నుంచి ఆదిబట్ల వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, కోఆప్షన్ సభ్యులు గోపాల్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్ సరస్వతితో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘన సన్మానం

షాద్‌నగర్‌టౌన్ : అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం రెండ్రోజుల్లో ముగియనున్న సందర్భంగా శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌తో పాటు కౌన్సిలర్లను శాలువలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు అంతయ్య, వెంకట్రాంరెడ్డి, ఈశ్వర్‌రాజు, శ్రీనివాస్, సర్వర్‌పాషా, శ్రీనివాస్, నర్సింహ, ప్రతాప్‌రెడ్డి, మహేశ్వరి, విశాల, ఆరీఫాబేగం, లతాశ్రీ, కృష్ణవేణి, ప్రేమలత, మాధురి, మానస, శారద, శాంతమ్మ, చంద్రకళ, కౌసల్య, సరిత, పావని, శ్రావణి, కో–ఆప్షన్ సభ్యులు పద్మ, షరాజ్ బేగం పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

ఇబ్రహీంపట్నంరూరల్ : మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావటంలో శానిటేషన్ సిబ్బంది పాత్ర వెలకట్టలేనిదని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవంతి అన్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవింద్రసాగర్ పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

యాచారంలో వాహనదారులతో ప్రమాణం చేయిస్తున్న సీఐ

కడ్తాల్ : మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టిన పోలీసులు

కడ్తాల్, జనవరి 25: రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై, పోలీసులు వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు అతిక్రమించిన 20 ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్ తరలించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

యాచారం : మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో ట్రాఫిక్ పోలీసులు శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేశారు. తనిఖీల్లో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన వారితో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణం చేస్తామని ప్రమాణం చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ గురించి విద్యార్థులకు వివరిస్తున్న బీజేవైఎం నాయకులు

అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివి

మంచాల, జనవరి 25: బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని బీజేపీ మండల అధ్యక్షుడు రాజు అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం మంచాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఆర్ అంబేద్కర్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, జీవిత చరిత్రను బావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు విజయ్, రాజుగౌడ్, చంద్రశేఖర్, జనార్ధన్, పూర్ణచందర్, పవన్, బద్రినాయక్ పాల్గొన్నారు.

పాఠశాల ప్రగతికి

చేయూత

కొందుర్గు, జనవరి 25: చౌదరిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతికోసం విటెక్ సంస్థ అండగా నిలిచింది. ఈ సందర్భంగా దాత సంజీవ్‌కుమార్ రూ.6లక్షల స్టేజ్, స్పోర్ట్స్ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయురాలు సునీతకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల ప్రగతి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు కొనియాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో

నెమలి మృతి

కేశంపేట, జనవరి 25: కుక్కల దాడిలో నెమలి మృతి చెందిన ఘటన కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ సమీపంలోని పంట పొలాల్లో శనివారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తాండ్ర కృష్ణారెడ్డి ఇంటి సమీపంలోని వ్యవసాయ పొలంలో జాతీయ పక్షి నెమలి మృతి చెంది పడి ఉందని, నెమలిపై కుక్కలు దాడిచేసినట్లు రైతులు గుర్తించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్

పనులు ప్రారంభం

నందిగామ, జనవరి 25: నందిగామ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను శనివారం డీఈ షాకీర్, ఏఈ కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణ, ఏఎమ్‌సీ డైరెక్టర్ నర్సింహ, శివ గౌడ్, సతీశ్, రమేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అందజేత

కడ్తాల్, జనవరి 25: మండల కేంద్రానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కూతురు దీపిక మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో స్థానికులతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు శనివారం దీపికను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కడారి రామకృష్ణ రూ.10 వేలు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ రూ.5 వేలు అందజేశారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్సీ కాలనీకి చెందిన గురిగళ్ల శేఖర్‌ను, దశరథ్‌నాయక్ పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, నాయకులు నర్సింహా, లాయక్ అలీ, రామచంద్రయ్య, వెంకటేశ్, పాండు, మహేశ్, అంజి, శ్రీకాంత్, రాజు, కరుణాకార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

12వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ఝాన్సీ

ఆమనగల్లు, జనవరి 25: మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను శనివారం కౌన్సిలర్ ఝాన్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, కౌన్సిలర్లు చెన్నకేశవులు, లక్ష్మణ్, విక్రంరెడ్డి, కృష్ణయాదవ్, నాయకులు నర్సింహ, జానయ్య, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

తరగతి గదిని అలంకరించుకుంటున్న విద్యార్థులు

కేశంపేట, జనవరి 25: మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్, ట్రాన్స్‌కో కార్యాలయాలతోపాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గణతంత్ర వేడుకలు జరుపుకొనేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ఆటల పోటీలతోపాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను అందజేయనున్నారు.

28న సీపీఐ జనరల్ బాడీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య

చేవెళ్లటౌన్, జనవరి 25: ఈ నెల 28న నిర్వహించే సీపీఐ జనరల్ బాడీ సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య తెలిపారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో సీపీఐ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి రామస్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల లోని కేజీఆర్ గార్డెన్‌లో పార్టీ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సాంబశివ రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత